క్లుప్తంగా

టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

నాదెండ్ల: బీసీ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రభుత్వం అందిస్తున్న చేయూతను అందిపుచ్చుకునేందుకు సచివాలయా ల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో స్వరూప రాణి చెప్పారు. 18 ఏళ్ల నిండి 50 ఏళ్ల లోపు వయస్సు కలిగిన మహిళలు దరఖాస్తుకు అర్హుల న్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు కలిగి నెలకు రూ.10 వేలు ఆదాయం కలిగి రూరల్ ఏరి యాల్లో నివాసం ఉంటున్న వారు అర్హులన్నారు. అర్బన్ ఏరియాల్లో లబ్ధిదారు లు నెలకు రూ.12 వేలు ఆదాయం లోపు కలిగి ఉండాలన్నారు. వీరికి 45 రోజుల పా టూ రోజుకు 8 గంటలు, 60 రోజుల పాటూ 6 గంటలు, 90 రోజుల పరి మితిలో 4 గంటలు ఎంపికైన ప్రదేశాల్లో టైలరిం గ్‌పై శిక్షణ ఉంటుందన్నారు. అనంతరం వీరికి ప్రభుత్వం ఉచితంగా అధునాతనమైన కుట్టుమి షన్ అందిస్తుందన్నారు.

ముగ్గురిపై గృహహింస కేసు

నాదెండ్ల: వివాహితను వేధిస్తున్న ముగ్గురు వ్యక్తులపై గృహహింస కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.పుల్లారావు తెలిపారు. సాతు లూరు గ్రామానికి చెందిన తాడిమళ్ళ నాగూర్‌బీ ఆరేళ్ళ క్రితం ముప్పాళ్ళకు చెందిన ప్రేమ్‌కుమార్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. వీరికి మూడేళ్ళ వయస్సున్న కుమార్తె ఉంది. గత కొద్ది నెలలుగా తన భర్త ప్రేమ్‌కుమార్, అత్తమామలు మరి యమ్మ, కోటేశ్వరరావులు వరకట్నం తీసుకు రమ్మంటూ తనను వేధించటమే కాక హింసిస్తు న్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

నేడు కొండవీడు యూపీ స్కూల్ వార్షికోత్సవం

యడ్లపాడు: కొండవీడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహిస్తున్న ట్లు పాఠ శాల హెచ్‌ఎం జి.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు సాంస్కృతిక కార్య క్రమాలతో ప్రారంభం అవుతాయని, కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరు కానునట్లు వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తప్పక పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కార్మికులపై దాడి చేసిన ఆరుగురిపై కేసు

చిలకలూరిపేటటౌన్: పెట్రోల్ బంకులో పని చేసే కార్మికులపై దాడి చేసిన సంఘటన మండ లంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... పట్టణానికి చెందిన యలగాల అనిల్, త్రివేణి దంపతులు మండలంలోని బొప్పూడి పరిధిలోని ధనలక్ష్మి నూలుమిల్లు సమీపంలో ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంకులో కొద్దిరోజులు గా కార్మికులుగా పనిచేస్తున్నారు. సుమారు రెండు నెలల క్రితం ఇదే పెట్రోల్ బంకులో ఆయిల్ కొట్టించుకునేందుకు అనంతవరం గ్రామానికి శవరపు రాజేష్ వచ్చారు. అయితే ఇక్కడి దంప తులతో కొద్దిపాటి వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి తిరిగి మూడు బైకులపై రాజేష్ అతని మిత్రు లు మరో ఐదు గురు పెట్రోల్ నిమిత్తం అదే బంకుకు వచ్చారు. రాజేష్ తన ఫ్రెండ్‌తో గతంలో నాతో వీరే గొడవ పడ్డారంటూ చెప్పడంతో వాగ్వాదం మొదలై దంపతులిద్దరిపై దాడి చేశారు. ఇదే విషయాన్ని త్రివేణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కార్మికు లపై దాడికి పాల్పడ్డ ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

నాదెండ్ల: గణపవరం–అప్పాపురం డొంక రోడ్డు నూతన బైపాస్ సమీపంలో పంటపొలాల్లో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఎస్సై జి.పుల్లారావు తెలిపిన వివరాల మేరకు పేకాటాడుతున్న ఐదుగురు జూదరులను అరె స్టు చేసి వారి వద్ద రూ.3 వేలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు తప్పవు

నూజెండ్ల: అనధికారికంగా మద్యం బెల్ట్‌షా పులు నిర్వహిస్తే కేసులు నమోదు చేయటం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ దేవర శ్రీనివాస రావు తెలిపారు. మండలంలోని రవ్వారం, ముప్పరాజువారిపాలెం, రాముడుపాలెం, నూజెండ్ల తదితర గ్రామాల్లో ఎక్సైజ్ పోలీ సులు గురువారం విస్తృత దాడులు నిర్వహించారు. తిమ్మాపురం గ్రామంలో అనధికారకంగా బెల్ట్ షాపు ఏర్పాటు చేసి మద్యం సీసాలు అమ్ము తున్న బొప్పురపు గోపిరాజును అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు నిర్వహించుతున్నా వారి సమాచారాన్ని తెలపటానికి సెల్‌నంబరు 9440902488 సంప్రదించాలన్నారు. గోప్యంగా ఉంచుతామన్నారు.

ఉపాధి హామీ పథకం ఏపీవోగా వెంకటేశ్వర్లు

బెల్లంకొండ: ఉపాధి హామీ పథకం ఏపీవోగా గురువారం వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరిం చారు. మాచవరం మండలంలో పనిచేస్తున్న ఆయన బదిలీపై బెల్లంకొండ మండలానికి వచ్చారు. ఇప్పటివరకు బెల్లంకొండలో ఏపీ వోగా విధులు నిర్వహించిన కోటమ్మ బదిలీపై పెదకూరపాడు మండలానికి వెళ్లారు. నూతనం గా బాధ్యతలు చేపట్టిన ఏపీవో వెంకటేశ్వర్లు ఎంపీడీవో హనుమారెడ్డిని కలిశారు. మండలం లోని అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరికి వంద రోజులు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుం టానని తెలిపారు.

ఆశాలపై రాజకీయ వేధింపులు ఆపండి

- అధికారులు జోక్యం చేసుకోవాలి
- యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి


మాట్లాడుతున్న శివకుమారి

నరసరావుపేట: మాత శిశు సంరక్షణకు గౌరవ వేతనం తీసుకుంటూ విశేష సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు తగదని, వేధింపులు ఆపకపోతే యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి హెచ్చరించారు. కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రం లో గురువారం ఆశా వర్కర్స్ జిల్లా కమిటీ సమా వేశం యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.భూ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఇటీవల కృష్ణా, అనంతపురం జిల్లాలో మృతిచెందిన ఆశా వర్కర్లు నాగలక్ష్మి, లక్ష్మీదేవిలకు సంతాపం తెలిపారు. అనంతరం శివకుమారి మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ కింద 2004లో ప్రవేశపెట్టిన పథకం మాతా శిశు మరణాలు చాలావరకు తగ్గుముఖం పట్టాయని, దీనిపై కేంద్రం నియమించిన కమిటీ కూడా సేవలు బాగున్నాయని ఆశా వర్కర్లను పరి మినెంట్ చేయాలని చెబుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఆరంభంలో రూ.75లు వేతనాన్ని యూనియన్ ఆధ్వ ర్యంలో చేసిన అనేక పోరాటాల ఫలితంగా ప్రస్తుతం రూ.10 వేలు వేతనం అమలైందని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ఆశావర్క ర్లపై రాజకీయ వేధింపులు జరుగుతున్నాయ న్నారు. పథకం ఆరంభం నుంచి పనిచేస్తున్న ఆశా వర్కర్లకు వేధింపులు తప్పడం లేదన్నారు. రాజకీయ వేధింపులను అధికారులు, ప్రజా ప్రతి నిధులు కానీ నిలువరించలేకపోతున్నారని, దీం తో ఆశ కార్యకర్తలు మానసిక ఒత్తిడికి గురై అనా రోగ్యం పాలవుతున్నారని, కొందరు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, వారాంతపు సెల వులు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఆశా వర్కర్లు జ్యోతి, ధనలక్ష్మి, సువార్త, రమణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవల సిబ్బందిని కొనసాగించాలి


సమావేశంలో ఆంజనేయనాయక్, డ్రైవర్లు

- సీఐటీయూ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్

నరసరావుపేట: గత ప్రభుత్వం 2022లో మొబైల్ అం బులేటరీ వెటర్నరీ క్లినిక్స్ ప్రాజెక్టు కింద రూ.240. 69కోట్ల నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గానికి రెండు చొప్పున 340 సంచార పశువైద్య ఆరోగ్య సేవా రథాలను ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిం దే. అయితే ఈ సంచార పశువైద్య ఆరోగ్యసేవా రథా లు జీవీకే ఈఎంఆర్‌ఐ సంస్థ నుంచి భవ్యకు బద లాయిస్తున్న నేపథ్యంలో పథకం ఆరంభంలో నియ మించిన సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలుచేయాలని సీఐటీయూ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కోటప్పకొండరోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో గురువారం అంబులెన్స్ డ్రైవర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫేజ్–1, ఫేజ్–2లలో ఇప్పటివరకు పనిచేసిన డ్రైవర్లు, వైద్యులు, సిబ్బందిని కొనసాగించాలన్నారు. ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉన్న ఏజెన్సీలకు ఇచ్చుకోవడంలో తమకేటువంటి అభ్యంతరం లేదని, కానీ ప్రస్తుతం ఉన్న సిబ్బందిని తొలగించి కొత్తవారిని నియమించే ఆలోచన విరమించుకోవాలన్నారు. పథకం లక్ష్యం మేరకు విశేషంగా పనిచేసిన సిబ్బందిని ఒక సంస్థ నుంచి మరో సంస్థకు మార్పేక్రమంలో సిబ్బందిని తొలగించడం ఏ మాత్రం తగదన్నారు. ఫేజ్–1 ఫిబ్రవరి 15తో ముగియగా ఫేజ్–2 ఈ నెల 5తో ముగియనున్న నేపథ్యంలో సిబ్బందిలో ఆందోళన నెలకొందన్నారు. ఫేజ్–1లో పనిచేసిన డ్రైవర్లు, వైద్య సిబ్బంది రెండు నెలల నుంచి పని, వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నెల 15 నుంచి భవ్య ఏజెన్సీ ద్వారా పథకం సేవలు కొన సాగుతాయని ప్రభుత్వం ప్రకటిస్తూనే 165 వాహనా లను సంచార వైద్య సేవలకు, మిగిలిన 175 వాహ నాలను 104 తరహాలో రోజుకో గ్రామంలో వైద్యశిబి రాలు నిర్వహించేలా మార్పు చేశారని, సిబ్బంది కొన సాగింపు విషయంలో స్పందించకపోవడం తగదన్నా రు. ఇప్పటివరకు పనిచేసిన సిబ్బందిని కొనసాగిం చడం ద్వారా పశువులకు వైద్య సేవలు సమర్థవంతం గా అందడంతో పాటు ఉపాధి అవకాశాలు ఉంటా యన్నారు. డ్రైవర్లు బి.గోవింద్ నాయక్, రమణ బాబు, షేక్ షరీఫ్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు న్యాయ సేవలు అందించాలి

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.నరేంద్రరెడ్డి



మాట్లాడుతున్న జడ్జి కె నరేంద్రరెడ్డి

చిలకలూరిపేట: పారా లీగల్ వలంటీర్లు న్యాయస్థా నానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తూ, ప్రజలకు న్యాయసేవలు అందించాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.నరేంద్రరెడ్డి చెప్పారు. మండల సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో గురువారం పారా లీగల్ వలంటీర్లకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయ మూర్తి నరేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు న్యాయ సేవలు చేయాలన్న సంకల్పం పారా లీగల్ వలం టీర్లు కలిగి ఉండాలని తెలిపారు. సమాజంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాల వారికి న్యాయసే వలు అందించటంలో కీలక పాత్ర వహించాల న్నారు. లాభాపేక్ష లేకుండా ప్రజలకు సేవ చేయా లన్న దృఢ చిత్తం కలిగి ఉండాలన్నారు. కార్యక్ర మంలో రిసోర్స్ పర్సన్‌లుగా న్యాయవాదులు పి.వెంకటేశ్వరరావు, జీవీహెచ్‌ఎస్ ప్రసాద్, టి. రామాంజనేయులు, ఎం.భానుప్రసాద్, వై.శ్రీనివా సరావు పాల్గొని వివిధ చట్టాలపై వలంటీర్లకు అవ గాహన కల్పించారు.

కొత్తలూరులో రీసర్వే పనులు పూర్తి

శావల్యాపురం: మండలంలోని కొత్తలూరు రెవెన్యూ గ్రామంలో చేపట్టిన రీసర్వే పనులు పూర్తి అయినట్లు తహసీల్దారు కె.సుజాత అన్నారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మాట్లాడుతూ కొత్తలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో 4412 ఎక రాలు భూములు ఉండగా అందులో 695 ఎక రాలు ప్రభుత్వ భూమి, 3717 ఎకరాలు పట్టాభూమిగా నిర్ధారణ చేసినట్లు తెలిపారు. రైతుల సమక్షంలో రెవెన్యూ అధికారులు 6 బృ ందాలు ఏర్పడి రోవర్ ఆధునీకరణ యంత్ర పరికరాలు ద్వారా కొలతలు సరిహద్దులు గుర్తించే పనులు పారదర్శకంగా చేశామన్నారు. రీసర్వే పనుల్లో రైతులకు ఎమైనా అభ్యంత రాలు ఉంటే తగిన ఆధారాలతో రెవెన్యూ అధికారులను రైతులు సంప్రదిస్తే సత్వరమే సమస్య పరిష్కారిస్తామన్నారు. రైతుల సమగ్ర వివరాలు భూముల విస్తీర్ణం తదితరవన్నీ ఆన్ లైన్‌లో నమోదు పనులు పదిరోజుల వ్యవధిలో పూర్తి కానున్నట్లు వెల్లడించారు. మండలం లోని కారుమంచి రెవెన్యూ గ్రామంలో రీసర్వే పనులు ప్రారంభమైనాయని తహసీల్దారు తెలి పారు. ఇందుకుగాను సర్వే టీం సభ్యులు ప్రభుత్వ భూములు గుర్తించే పనులు జరు గుతున్నాయన్నారు. 7426 ఎకరాలు భూములు సర్వే చేయాల్సి ఉందన్నారు. వారం రోజుల వ్యవధిలో గ్రామంలో రైతు సమక్షంలో గ్రామసభను ఏర్పాటు చేసిన అనంతరం పట్టా దారు భూముల సర్వే పనులు ప్రారంభిస్తామ న్నారు. డిప్యూటీ సర్వే అధికారి పేరిసోముల నాసరయ్య, వీఆర్వో ఉప్పలూరి చిన మం గయ్య ఉన్నారు.

ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ



యడ్లపాడు: పుచ్చలపల్లి సుందరయ్య కళాని లయం 22వ జాతీయస్థాయి నాటికల పోటీల ఆహ్వాన పత్రికల్ని గురువారం చిన్నారి అద్వైత్ గాంధీ చేతులు మీదుగా పరిషత్ నిర్వాహకులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని ఇం టింటికి తిరిగి సంప్రదాయ పద్ధతిలో వీటిని పంపిణీ చేశారు. సదరు చిన్నారి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌పీఏసీ చైర్మన్, శేరిలింగంప ల్లి ఆరెకపూడి గాంధీ మనవడు కావడం విశేషం . కార్యక్రమంలో కళానిలయం అధ్యక్షులు ముత్తవరపు సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి ముత్తవరపు రామారావు, పద్మారావు, ఉపాధ్య క్షులు జరుగుల శంకరరావు, కోశాధికారి నూత లపాటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత రీ సర్వే ప్రక్రియ ప్రారంభం

కుందురువారిపాలెం(ముప్పాళ్ళ): మండలం లోని కుందురువారిపాలెం గ్రామంలో రెండవ విడత రీ సర్వే ప్రక్రియను తహసీల్దార్ ఎం .భవానిశంకర్ గురువారం ప్రారంభించారు. అనంతరం రైతులు, సర్వే సిబ్బందితో స్థానిక కల్యాణ మండపంలో సమావేశం నిర్వహిం చారు. సర్వే జరిగే ప్రాంతంలో ఉన్న రైతులంద రికీ ముందస్తు సమాచారం అందించాల న్నారు. రైతుల సమక్షంలోనే సర్వే పూర్తి చేయా లన్నారు. రైతులు కూడా భూములకు సంబం ధించిన రికార్డులను సర్వే సిబ్బందికి అందించి సహకరించాలన్నారు. ప్రతి రోజు సర్వే పూర్త యిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాదు, గ్రామ సర్పంచ్ వెంకటప్పారెడ్డి, మండల సర్వే యర్ టి.సుధాకర్, వీఆర్వో దాసు తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ


ర్యాంకులు సాధించిన విద్యార్థులతో స్కూల్ డైరెక్టర్ పవన్

చిలకలూరిపేట: విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీ పరీ క్షలలో రాణించటం అభినందనీయమని వికాస్ స్కూల్ డైరెక్టర్ దండా పవన్ చెప్పారు. ఏపీ ప్రైవేట్ అండ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసి యేషన్, ఈ–అభ్యాస్ అకాడమీ సంయుక్త ఆధ్వ ర్యంలో రాష్ట్ర స్థాయిలో సైంటిఫిక్ యాటిట్యూడ్ టెస్ట్ పరీక్ష ఇటీవల నిర్వహించారు. ఈ పరీక్షలలో రాష్ట్ర వ్యాప్తంగా 500 కు పైగా పాఠశాలల నుంచి 60 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీ క్షల్లో సుబ్బయ్యతోటలోని వికాస్ స్కూల్ విద్యార్థి కె.హరిన్ సాయి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. ఈ విద్యార్థితో పాటు ఇదే పాఠశాలకు చెందిన సంచిత్‌జైన్ పదో ర్యాంకు, సీహెచ్ నవ్య 13వ ర్యాంకు, ఎస్.కళ్యాణ్‌రామ్ 15వ ర్యాంకు, ఎ.భవ్యశ్రీ 16వ ర్యాంకు, టి.హాసిని సాయిలక్ష్మి 17వ ర్యాంకు ఇలా 30 ర్యాంకుల లోపు 18 మంది ర్యాంకులు సాధించారు. ఈ విద్యార్థులకు గురు వారం పాఠశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ దండా రోజాశ్రీ, ప్రిన్సిపాల్ కల్పన, ఐఐటీ ఫౌండేషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి

డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీ రాణి

రొంపిచర్ల: ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలని డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీ రాణి అన్నారు. మహిళాభివృద్ధి మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమా వేశంలో పాల్గొన్న డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీ రాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదిగేందుకు ప్రణాళిక రూపకల్పన చేస్తున్నారన్నారు. దీనికి తగ్గ ట్టుగా కార్యాచరణ తయారు చేయాలని ఆదేశిం చారు. ఇందులో భాగంగా యానిమేటర్లకు, స్వయం సహాయక సభ్యులకు సమావేశం ఏర్పాటు చేసి జీవనోపాధి కోసం వార్షిక ప్రణాళిక తయారు చేయాలన్నారు. తయారు చేసిన ప్రణాళికను యాప్ లో ఎంటర్ చేయాలన్నారు. దీని ప్రకారం మహి ళలకు జీవనోపాధి అవకాశాలు మెరుగుపరిచి పారి శ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కృషి చేయా లన్నారు. ఈ సందర్భంగా యానిమేటర్లకు వీవోఏ లకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో డీపీయం హనుమానాయక్, ఏపీయం సోమశేఖర్, సీసీలు మల్లేశ్వరరావు, సత్యనా రాయణ, రాజు, ఆదిలక్ష్మీ, పార్వతి, అకౌంటెంట్ రాధిక, యానిమేటర్లకు, వీఓఎలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం


ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు

బెల్లంకొండ: మండలంలోని పులిచింతల ప్రాజె క్టు ముంపు గ్రామమైన కేతవరం గ్రామంలోని లక్ష్మీన రసింహస్వామి ఆలయంలో గురువారం ధ్వజస్తంభ, పరివార దేవతల విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్య క్రమం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. కొండ దిగువనగల ఆలయం వద్ద ధ్వజస్తం భాన్ని వేద మంత్రోచ్చారణల నడుమ ప్రతిష్ఠించారు. ఈ ప్రతిష్టా కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, పూజలు నిర్వ హించారు. అనంతరం అన్నదాన వితరణ కార్య క్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ప్రతిష్టా కార్యక్రమంలో గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, రిటైర్డ్ తహసీల్దార్ పి.భాస్కరరావు, దేవదాయ శాఖ ఈవో అవుదూరి వెంకటేశ్వరరెడ్డి, ఆలయ కమిటీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పాశం నరసింహారెడ్డి, ఈమని వెంకటరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

చివరి భూములకు..



మండలంలోని పమిడిపాడు బ్రాంచ్ కెనాల్ పరిధిలోని త్రిపురపురం మేజర్ కాల్వకు జలకళ సంత రించుకుంది. కాల్వకు ఈమధ్యనే అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రధాన కాల్వ నుంచి కంభంపాడు, పమిడిపాడు, గుర్రపునాయుడు వారిపాలెం, తదితర గ్రామాల నుంచి సూమారు 20 కిలోమీటర్ల పరిధిలో త్రిపురపురం మేజరు పరిధిలోని ఉన్న అనధికార తూములు, తాత్కాలిక అడ్డీలతో చివరి భూములకు సాగు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో త్రిపురపురం మేజరు చివరిభూముల రైతులకు సాగునీరు పూర్తిస్థాయిలో అందించాలనే లక్ష్యంతో డీసీ చైర్మన్ గంగినేని రాఘవ పర్యవేక్షణలో ఇటీవల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కాల్వకు ఇరువైపులా 37 కిలో మీటర్ల మేర కాల్వ కట్టను అభివృద్ధి చేస్తూ అక్రమ తూములను తొలగించి చివరి భూములకు సాగు నీరు అందేలా చర్యలు చేపట్టారు. దీంతో సుబాబుల్ జామాయిల్ పంటల సాగుకు అదనంగా వాణిజ్య పంటలు సాగుకు చేపట్టేందుకు రైతులు అనువుగా మారింది.

–నూజెండ్ల

సమాజాభివృద్ధిలో మతబోధకుల పాత్ర కీలకం

ఎస్‌బీఐ బ్యాంకు మేనేజరు వలేటి ప్రసాదు


ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రసాదు

శావల్యాపురం: సమాజ అభివృద్ధిలో క్రైస్తవ మతబో ధకుల పాత్ర కీలకమని ఎస్‌బీఐ బ్యాంకు శాఖ మేనేజరు వలేటి ప్రసాదు అన్నారు. గురువారం స్థానిక రిడెంప్షన్ బైబిల్ స్కూల్లో 22వ గ్రాడ్యుయే షన్ కార్యక్రమంలో భాగంగా పట్టభద్రులకు ధ్రువీ కరణ పత్రాలు పంపిణీ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బైబిల్ స్కూల్లో గ్రాడ్యుయేట్స్ (పట్టభద్రులు) అయిన వారందరు ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో పయనించాల న్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ దంపతులు సీహెచ్ యేహేజ్కేలును ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పట్టభద్రులైన విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతి మార్గం సంస్థ డైరెక్టరు జి.ఐజయ్య, మత బోధకులు వయ్యేకల్లు ఏసుపాదం, ప్రభుదాసు, కాలేషా, రాజేష్, రాక్‌ప్రశాంత్, నిశాంత్, జక్రయ్య, కస్మూరియే హేజ్కేలు సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్ ఎండేవర్ అవార్డుకు రొంపిచర్ల విద్యార్థులు


విద్యార్థులతో ఎంఈవో బ్రహ్మేశ్వరరావు, ఉపాధ్యాయులు

రొంపిచర్ల : స్థానిక బీసీ కాలనీలో గల సెయింట్ ఫిలోమినాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు స్టేట్ లెవెల్ ఇంగ్లిష్ ఎండేవర్ అవార్డుకు ఎంపిక య్యారని స్కూల్ సెక్రటరీ–కరస్పాండెంట్ కె.పి. జైయన్, డైరెక్టర్ కె.పి. లిస్సిజోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల అవార్డుకు సం బంధించి నిర్వహించిన పరీక్షలో తమ స్కూల్‌కు చెందిన ఒకటవ తరగతి విద్యార్థి జె. ప్రణవి స్టేట్ 5వ ర్యాంక్, రెండవ తరగతి విద్యార్థి షేక్. నూసీన స్టేట్ 3వ ర్యాంక్, రెండవ తరగతి విద్యా ర్థి టి. కాల అన్విత స్టేట్ రెండవ ర్యాంక్, 5వ తరగతి విద్యార్థి వై. యజ్విత శ్రీ స్టేట్ 4వ ర్యాం క్ సాధించారన్నారు.

ఈ సందర్భంగా మండల విద్యా వనరుల కేం ద్రంలో జరిగిన కార్యక్రమంలో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎంఇఓ–2 డి.బ్రహ్మేశ్వ రరావు, సిబ్బంది అభినందించారు. అదే విధం గా గ్రామీణ ప్రాంతంలో అత్యుత్తమ ప్రమాణాలతో స్కూల్ నిర్వహిస్తూ, విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన చేస్తూ, వారికి స్టేట్ ర్యాం కులు సాధించేందుకు కృషి చేసిన స్కూల్ సెక్రట రీ–కరస్పాండెంట్ కె.పి. జైన్, డైరెక్టర్ కె.పి.లి స్సిజోష్, ఉపాధ్యాయులను అభినందించారు.

వేల్పూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం


సబ్ స్టేషను ప్రారంభిస్తున్న డీఈఈ రాంబొట్ల

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామం లో 33/11 కె.వి.సామర్థ్యం కల్గిన విద్యుత్ సబ్ స్టేషను విద్యుత్ అధికారుల సారథ్యంలో గురు వారం ప్రారంభోత్సవం చేసినట్లు మండల విద్యుత్ శాఖాధికారి జవ్వాజి నటరాజ్ తెలిపారు. ఈసంద ర్భంగా నరసరావుపేట డివిజన్ విద్యుత్‌శాఖాధికారి డీఈఈ సి.హెచ్.రాంబొట్ల పాల్గొని మాట్లాడుతూ వేల్పూరు, గంటావారిపాలెం, వెలమవారిపాలెం, ఇర్లపాడు గ్రామాలకు నిరంతరం ఈసబ్‌స్టేషను నుంచి త్రీఫేస్ విద్యుత్ సరఫరాను వినియోగదా రులకు అందజేస్తామన్నారు. శావల్యాపురం నుంచి ఇర్లపాడు గ్రామం వరకు వ్యవసాయ విద్యుత్ నిమిత్తం లైను పనులు త్వరితగతిన పూర్తి చేస్తామ న్నారు. అలాగే నూతనంగా ప్రారంభమైన విద్యుత్ సబ్‌స్టేషను టెస్టింగ్ కోసం ప్రత్యేకంగా విద్యుత్ సిబ్బంది పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. వేల్పూరు విద్యుత్ సబ్ స్టేషను పరిధిలోని గ్రామా లకు చెందిన వినియోగదారులు విద్యుత్‌కు అంత రాయం వాటిల్లితే సెల్‌నంబరు 9281034240 సం ప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యుత్ అధి కారులు రామసుబ్బారావు, ఏడీఏ భవనం వెంకటే శ్వరరెడ్డి, ఎస్.ఏడుకొండలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి విజేతలకు బహుమతులు పంపిణీ


సర్టిఫికెట్లను అందిస్తున్న ఎంఈవో ఎంవీ నాగరత్నం

యడ్లపాడు: విద్యార్థులు అన్నిరంగాల్లో ఉత్సా హంగా పాల్గొనాలని యడ్లపాడు ఎంఈవో ఎంవీ నాగరత్నం చెప్పారు. జనవిజ్ఞాన వేదిక సైన్స్ డే సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన 'యురేకా సైన్స్ ఎక్స్ పో' పోటీల్లో జిల్లాస్థాయిలో విజేతలైన యడ్లపాడు విద్యార్థులకు గురువారం బహుమతి అందజేశారు. స్థానిక నారాయణ స్కూల్ విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీలో మొదటి బహుమతి సాధించారు. పర్యావరణం విభాగంలో యడ్లపాడు జడ్పీ హైస్కూల్ విద్యా ర్థునులు మొదటి బహుమతి గెలుచుకున్నారు. విజేతలైన విద్యార్థులకు ఎంఈవో ఎంవీ నాగ రత్నం చేతుల మీదుగా జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అం దించారు. కార్యక్రమంలో ధూళిపాళ వెంకట్రావు, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దార్ల బుజ్జిబాబు, చిలకలూరిపేట డివిజన్ అధ్యక్షులు చెరుకూరి సృజన, జిల్లా అధ్యక్షులు డాక్టర్ చుక్కా విన్సెంట్ పాల్, సలహాదారులు డాక్టర్ వీపీ సుబ్బారావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతి ర్యాలీ జయప్రదం చేయండి


మాట్లాడుతున్న హైడ్ రాజు

వినుకొండ: గత నెల 24న అను మానాస్పదంగా మృతి చెందిన ప్రవీణ్ పగడాల కుటుంబానికి సమ గ్రమైన న్యాయం జరగాలని విను కొండ క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఈ నెల 4వ తారీకున శాంతి ర్యాలీ నిర్వహిస్తు న్నట్లు అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ పల్నాడు జిల్లా అధ్య క్షులు హైడ్ రాజు తెలియజేశారు. ఆర్టీసీ డిపో వద్ద ఉన్న జీవాలయం వద్ద నుం చి ర్యాలీగా బయలుదేరి శివయ్యస్థూపం మీదుగా ర్యాలీ సాగుతుందన్నారు. అనంతరం జయప్రద హాస్పిటల్ ప్రాంగణంలో భారీ సంస్మరణ సభ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పల్నాడు జిల్లా పొలిటికల్ అధ్యక్షులు ఆర్. ప్రసన్న కుమార్, అడ్వైజరీ బోర్డ్ గౌరవ అధ్యక్షులు గుండాల స్వైనోమ్, గంటె పోగు స్టీవెన్‌బాబు, పాస్టర్స్ దేవప్రసాద్, గాంధీ, రాజేంద్ర ప్రసాద్, యాకోబు, సామ్యేలు, బర్నబాస్, రాజన్న, పూర్ణచంద్రరావు, రామయ్య పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నరసరావుపేట డివిజన్
99122 25439 (నరసరావుపేట)
90105 83302
90102 03704 (చిలకలూరిపేట)
97054 44152 (వినుకొండ)
Office mail : sakshigntadvt@gmail.com